# సభా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



**ఇల్లందు, జూన్ 20, ప్రజాజ్యోతి:** పట్టణంలోని సింగరేణి స్కూల్ గ్రౌండ్ నందు నేడు నిర్వహించనున్న భారీ బహిరంగ సభ స్థలాన్ని శుక్రవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య పరిశీలించారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొననున్న బహిరంగ సభ ఏర్పాట్లపై ఎమ్మెల్యే అధికారులతో చర్చించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా, సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని

మిగతా 2 లో...

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



భద్రాద్రి కొత్తగూడెం

శనివారం | 21 | జూన్ | 2025 ◆ పేజీలు : 3



2 లో..

# రైతు నేస్తం... మా కలెక్టర్..

ప్రకృతి వ్యవసాయానికి నూతన చైతన్యపు శ్రీకారం తుడుతూనే.. రైతుల అభ్యున్నతికి మార్గదర్శిగా నిలుస్తున్నారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జీతేష్ వి పాటిల్. ఆయన దూరదృష్టి, సమర్థవంతమైన పాలన జిల్లాలో వ్యవసాయ రంగాన్ని కొత్త పుంతలు తొక్కించడంలో కీలక పాత్ర పోషిస్తోంది. విత్తనాల నాణ్యత మెరుగుపరచడం, వ్యవసాయ ఆధారిత శిక్షణా కార్యక్రమాలు, రైతు ఫెయిర్ లు, డ్రిప్ ఇరిగేషన్, జైవిక విత్తనాల పంపిణీ వంటి అనేక కార్యక్రమాలను కలెక్టర్ తన నేతృత్వంలో ప్రారంభించారు. మొట్టమొదటిసారిగా జిల్లాలో "డిజిటల్ వ్యవసాయ మేళా" నిర్వహించి రైతులకు నూతన సాంకేతికతను పరిచయం చేస్తూ.. ''రైతు నేస్తం మా కలెక్టర్'' అనేలా పేరుగాంచుతున్నారు .

◆ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

- జిల్లాలో ప్రకృతి వ్యవసాయానికి నూతన చైతన్యం.
- బయోచార్ తో రైతాంగానికి కొత్త ప్రేరణ
- మునగ సాగుతో సత్ఫలితాలు సాధించేలా ప్రణాళిక
- చేపల పెంపకం తో మారుమూల గ్రామాల్లోను వెలుగులు.
- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముందు చూపు దార్శనికతతో ..
- మారనున్న భద్రాద్రి కొత్తగూడెం రైతుల ఆర్థిక స్థితిగతులు

## భద్రాచలంలో ఉల్లాసంగా ఒలంపిక్ డే రన్




- పాల్గొన్న ఎమ్మెల్యే, పీవో, ఏఎస్పీ

**భద్రాచలం, జూన్ 20(ప్రజాజ్యోతి ):** జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఒలంపిక్ డే సందర్భంగా పాల్వంచలో 18న ప్రారంభమైన ఒలింపిక్ రన్ శుక్రవారం భద్రాచలానికి చేరుకుంది. భద్రాచలంలో ఒలంపిక్ జ్యోతిని క్రీడాకారులు ఎమ్మెల్యే తెల్లం

మిగతా 2 లో...

## రోడ్డు ప్రమాదంలో మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి కోటి రూపాయల క్లెయిమ్

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు
- టాటా ఏఐఏ టర్మ్ కొత్తగూడెం బ్రాంచ్ మేనేజర్ జక్కుల సతీష్




**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 20, ప్రజాజ్యోతి:** రోడ్డు ప్రమాదంలో మరణించిన ఒక కానిస్టేబుల్ కుటుంబానికి ఇన్సూరెన్స్ క్లెయిమ్ ద్వారా రూ కోటి రూపాయలు అందాయి , ఇన్దుకు సంబంధించిన వివరాలు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ , టాటా ఏఐఏ టర్మ్ ఇన్సూరెన్స్ కొత్తగూడెం బ్రాంచ్ మేనేజర్ జక్కుల సతీష్ లు తెలిపిన ప్రకారం ఈ విధంగా ఉన్నాయి, పోలీస్ కానిస్టేబుల్ తన్నీరు అనిల్ కుమార్ రోడ్డు ప్రమాదంలో ఆకస్మిక మృతితో ఆయన కుటుంబం

మిగతా 2 లో...

## సభా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

(మొదటి పేజీ తరువాయి...)

అధికారులకు, పార్టీ నేతలకు సూచించారు. ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని ప్రజలు భారీగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రబాను, ఇల్లందు సీఐ బత్తుల సత్యనారాయణ, ఎమ్మెల్యే పిఏ రాజేష్, నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, చిల్లా శ్రీనివాస్, నాయకులు డి శివకుమార్, చెన్నూరి కృష్ణ, ఎర్రసంగి ఎంకన్న, సైదా మియా తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో ఉల్లాసంగా ఒలంపిక్ డే రన్

(మొదటి పేజీ తరువాయి...)

వెంకట్రావుకు అందజేశారు. ఈ రన్ లో ఎమ్మెల్యేతో పాటు ఐటీడీఏ పీవో రాహుల్, ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ లు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలో 400 మీటర్ల అథ్లెటిక్స్ ట్రాక్ కోసం ఐదెకరాలు సేకరించాలని, త్వరలోనే ఆ ట్రాక్ నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామన్నారు. ఐటీడీఏ పీవో రాహుల్ మాట్లాడుతూ భద్రాచలం పరిసర ప్రాంతంలో గిరిజన క్రీడాకారులు అద్భుతంగా రాణిస్తున్నారని వారికి తమవంతు సహకారం ఉంటుందన్నారు. ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ యువత గంజాయి వంటి చెడు వ్యసనాలకు లోనుకాకుండా క్రీడల వైపు మళ్లాలని యువతను కోరారు. భద్రాచలం పట్టణాన్ని గంజాయి రహిత పట్టణంగా మార్చాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు యుగంధర్రెడ్డి, చైర్మన్ కె.మహిధర్, చీఫ్ పాటర్న్ నాగ సీతారాములు, వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీ పి.నాగేంద్రబాబు, భద్రాచలం కన్వీనర్ గిరిప్రసాద్, జిల్లా టెన్నిస్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు దాట్ల రాజు, జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ట్రెజరర్ కుంచాల రమేష్, ఉదయ్కుమార్, జిల్లా పవర్లైఫ్టింగ్ అసోసియేషన్ కార్యదర్శి రామిరెడ్డి, పీడీలు శ్వేత, దుర్గారావు, ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## సండే బ్రిక్స్ చాలెంజ్" కోసం ఆదివారం ఉదయం 7 గంటల లోపు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్




**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 20, ప్రజా జ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించబడనున్న "సండే బ్రిక్స్ చాలెంజ్" కార్యక్రమానికి, అదే రోజు ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు ప్రగతి మైదానంలో ఏర్పాటు చేయబడ్డ రిజిస్ట్రేషన్ కౌంటర్ వద్ద తప్పనిసరిగా పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు.రిజిస్ట్రేషన్ చేసుకున్నవారికే పోటీలో పాల్గొనేందుకు అనుమతి ఇవ్వబడుతుంది అని కలెక్టర్ స్పష్టం చేశారు.

### పోటీ విధానం

ఈ పోటీ కోసం మొత్తం 7 సీఎస్ఇ బి మట్టి ఇటుక తయారీ యంత్రాలు అందుబాటులో ఉంటాయని,ఒక్కో యంత్రం వద్ద ఒకేసారి 6 మంది పాల్గొనవచ్చున్నారు, ప్రతి బృందానికి 30 నిమిషాల సమయం కేటాయించబడుతుందన్నారు, ప్రతి 30 నిమిషాల రౌండ్ లో 7 యంత్రాల వద్ద 6 మంది చొప్పున పాల్గొంటారని, మొత్తం 4 రౌండ్లు నిర్వహించబడతాయని (ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు).ప్రతి రౌండ్ ప్రారంభానికి ముందు డెమోన్స్ట్రేషన్ ఇవ్వబడుతుందన్నారు, గరిష్ట సంఖ్యలో మట్టి ఇటుకలు తయారు చేసిన 7 బృందాలను "బ్రిక్స్ ఛాంపియన్స్" గా గుర్తించి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా టీ షర్ట్ బహుమతి ప్రదానం చేయబడుతుందని, అదేవి ధంగా ఇటుకలు తయారు చేసిన ప్రతి ఒక్కరికి క్యాప్/టోపీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

# రైతు నేస్తం.. మా కలెక్టర్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 20, (ప్రజా జ్యోతి):** ప్రకృతి వ్యవసాయానికి నూతన చైతన్యపు శ్రీకారం తుడుతూనే.. రైతుల అభ్యున్నతికి మార్గదర్శిగా నిలుస్తున్నారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జీతేష్ వి పాటిల్. ఆయన దూరదృష్టి,సమర్థవంతమైన పాలన జిల్లాలో వ్యవసాయ రంగాన్ని కొత్త పుంతలు తోక్కించడంలో కీలక పాత్ర పోషిస్తోంది. విత్తనాల నాణ్యత మెరుగుపరచడం, వ్యవసాయ ఆధారిత శిక్షణా కార్యక్రమాలు, రైతు ఫెయిర్ లు, డ్రిప్ ఇరిగేషన్, జైవిక విత్తనాల పంపిణీ వంటి అనేక కార్యక్రమాలను కలెక్టర్ తన నేతృత్వంలో ప్రారంభించారు. మొట్ట మొదటిసారిగా జిల్లాలో "డిజిటల్ వ్యవసాయ మేళా" నిర్వ హించి రైతులకు నూతన సాంకేతికత ను పరిచయం చేస్తూ.. ''రైతు నేస్తం మా కలెక్టర్'' అనేలా పేరుగాంచుతున్నారు .

### బయోచార్ తో కొత్త ప్రేరణ ...

జిల్లాలో ప్రకృతి వ్యవసాయానికి నూతన దిశను అందిస్తూ, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్వయంగా బయోచార్ తయారీని ఆచరణలో చూపించి రైతులకు కొత్త ప్రేరణ ఇస్తున్నారు. సేంద్రియ పద్ధతుల్లో మట్టికి పోషకాలు అందిస్తూ దిగుబడులు పెంచే ఈ బయోచార్ తయారీ పద్ధతులపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమలు సైతం నిర్వహించి రైతులకు వివరించారు. ప్రకృ తి వ్యవసాయాన్ని ఆచ రించి రైతులు ఆర్థికంగా బలోపేతం, ఆరోగ్య ఆరోగ్యవంతమైన జీవితం గడుపుతూ ముందుకు సాగాలని అయన దృఢ సంకల్పాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రకృతి పద్ధతులపై రైతుల్లో అవగాహన పెరిగేలా చర్యలు చేపట్టారు. దీంతో జిల్లో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా ఈ కార్యక్రమం కీలకం గా మారుతోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సహజ వనరుల వాడ క ంతో పాటు వ్యయాన్ని తగ్గించ డంలో బయోచార్ కీలక పాత్ర పోషిస్తుందని కలెక్టర్ సైతం పేర్కొన్నారు.



### మునగ సాగుకు ప్రోత్సాహం...

వ్యవసాయరంగం పై ప్రత్యేక దృష్టి సారించి రైతుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు కలెక్టర్ వివిధ మార్గాలను అన్వేషిం చారు. దీనిలో భాగంగా ప్రత్యేకంగా మునగ సాగుకు ప్రోత్సాహం ఇస్తూ అనేక మండలాల్లో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మునగ సాగు ద్వారా తక్కువ పెట్టుబడి, అధిక ఆదాయాన్నిఅందుకోవచ్చని రైతులకు తెలియజేస్తూ చైతన్యపరిచారు. మునగ సాగు వల్ల లాభాలు, మార్కెటింగ్ అవకాశాలపై అవగాహన కల్పించి రైతులను అధికం గా అ భివ ృద్ధి పరిచేందుకు ఎంతగానో కృషి చేస్తున్నారు.రైతులు ఒకే పంటపై ఆధారపడకూడదని అంతర్ పంటల సాగు ద్వారా ఆర్థిక అభివృద్ధి చెందాల ని తెలియజేస్తూ పెరటి కోళ్ల పెంపకం, తేనెటీగల పెంపకం, పుట్టగొడుగుల సాగు వంటి వాటిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి రైతులను చైతన్యవంతులని చేస్తున్నారు.



### చేపల పెంపకం తో మారుమూల గ్రామాల్లో వెలుగు...

చేపల పెంపకాన్ని కేవలం చెరువులకే పరిమితం చేయకుండా, వ్యవసాయ క్షేత్రాల్లోని ఫామ్ పొండ్లలో పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇది జిల్లా వ్యవసాయ విధానాల్లో సమగ్ర వ్యవసాయాన్ని (ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్) ప్రోత్సహించేందుకు తీసుకున్న వినూత్న నిర్ణయంగా నిలిచింది. ప్రతి రైతు పొలం వద్ద ఏర్పాటు చేసిన నీటి సంరక్షణ గుంతలను కేవలం సాగునీటి ఉద్దేశానికే కాకుండా, చేపల పెంపకానికి ఉపయోగించాలనే ఆలోచనతో కలెక్టర్ కీలక మార్గదర్శకాలు జారీ చేశారు. దీని ద్వారా రైతులకు అదనపు ఆదాయం, ఆహార భద్రత, వ్యవసాయ ఖర్చుల్లో తగ్గుదల వంటి ప్రయోజనాలు కలుగుతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. వ్యవసాయ క్షేత్రాలలో అంతర్ పంటగా ఫామ్ పౌండ్ ఇళ్లలో చేపల పెంపకం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చని పలు యూనిట్లను స్థాపించి నిరూపిస్తున్నారు. ఈ దూరదృష్టి ఆలోచనలన్నీ రేపటి రైతుల అభివృద్ధికి దోహదపడుతాయని జిల్లా రైతాంగం హర్షం వ్యక్తం చేస్తోంది.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి కోటి రూపాయల క్లైయిమ్

(మొదటి పేజీ తరువాయి...)

తీవ్ర విషాదంలో పడింది. పోలీస్ కానిస్టేబుల్ అనిల్ పాల్వంచ డిఎస్పి ఆఫీస్ నందు కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహించేవారు.అయితే తీసుకున్న టాటా ఏ ఐ ఏ టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ ద్వారా కుటుంబానికి ఆర్థికంగా భారీ భద్రత లభించింది. పోలీస్ కానిస్టేబుల్ అనిల్ కుమార్ సెప్టెంబర్ 2022న టాటా ఏ ఐ ఏ ద్వారా వార్షిక ప్రీమియంగా రూ.28,761/- చెల్లించి టర్మ్ పాలసీ తీసుకున్నారు.13 డిసెంబర్ 2024న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం తోగ్గుడెం గ్రామం దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన ప్రాణాలు కోల్పోయారు.ఆయన నామినీగా ఉన్న తన్నీరు నాగలక్ష్మి జనవరి 8న క్లైయిమ్ ప్రక్రియ కొత్తగూడెం బ్రాంచ్ నందు ప్రారంభించారు. అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించిన అనంతరం మార్చి 28, 2025న క్లైయిమ్ మొత్తం రూ.1,00,00,000/- (ఒక కోటి)వారి ఖాతాలోకి జమ చేయబడింది. పాలసీ తీసుకున్న మూడు సంవత్సరాలలోనే అనుకోని రోడ్డు ప్రమాదంలో మరణించినప్పటికీ కోటి రూపాయల ఇన్సూరెన్స్ డబ్బులను నామిని అయినటువంటి తన్నీరు నాగలక్ష్మి అకౌంట్లో జమ చేయడం జరిగిందన్నారు,

### టర్మ్ ఇన్సూరెన్స్ ప్రాముఖ్యత

సందర్భాన్ని పురస్కరించుకుని టాటా ఏ ఐ ఏ లైఫ్ ఇన్సూరెన్స్ కొత్తగూడెం బ్రాంచ్ మేనేజర్ జక్కుల సతీష్ ఒక సాధారణ ప్రీమియంతో అకాల మరణంలో కుటుంబానికి కోట్లలో భద్రత అందేలా టర్మ్ ఇన్సూరెన్స్ పనిచేస్తుంది అని అన్నారు. ప్రతి కుటుంబ నేత జీవిత భద్రతకు ఈ కాలంలో టర్మ్ బీమా తప్పనిసరి అన్నారు, ఈ ఉదాహరణ పాలసీ తీసుకున్న మూడేళ్లలో ఆక్సిడెంట్ ద్వారా మరణించిన వ్యక్తి కుటుంబానికి కోటి రూపాయల బీమా ఇవ్వడం జరిగిందని, ఎవరికైనా బీమా విషయంలో ఎలాంటి అపోహలు ఉన్న తొలగించడానికి తాము సిద్ధంగా ఉన్నాము అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఎంప్లాయిస్ రాహుల్ వెంకటేష్,లీడర్స్ తానికొండ నాగేంద్ర రెడ్డి, కొచ్చెర్ల కమలరాణి, భూక్యా తారాప్రసాద్, దేవునూరి శివప్రసాద్,కొర్ర రాములు,ఆనంద్ వర్ధన్,అనిల్ శివలీల,జాడి సుమన్,నాగలక్ష్మి,పావని,మహేష్ పాల్గొన్నారు.

# సింగరేణి సీఎండీని కలిసిన ఐఎన్టియుసి నేతలు




**ఇల్లందు, జూన్ 20, ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థ సియండి బలరాం నాయక్ ను శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి పలు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి పలు సమస్యలను దృష్టికి తీసుకురావడం జరిగింది.సింగరేణిలో గత చాలా కాలంగా కొనసాగుతున్న మారుపేర్ల సమస్యపై కులంకుశంగా చర్చించి, తక్షణమే సర్క్యులర్ జారీ చేసి పరిష్కరించాలని కోరారు. మెడికల్ బోర్డుల నిర్వహణలో లోపాలు గతంలో హయ్యర్ సెంటర్ కు రెఫర్ అయిన కార్మికులకు మరల కార్పొరేట్ మెడికల్ బోర్డు ఏర్పాటు చేయకపోవడం వల్ల జీతాలు నిలిపివేయబడ్డాయని, వాటి వల్ల తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. మెడికల్ బోర్డులను క్రమం తప్పకుండా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. డిస్మిస్ కార్మికులకు మరో అవకాశం, ఉద్యోగం నుంచి తొలగించబడిన మైనింగ్ సిబ్బందికి (సర్దార్లు సహా) ఒక్కసారి వన్ టైమ్ అవకాశం ఇవ్వాలని కోరారు. హైదరాబాద్ లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిహైదరాబాద్ లో 100 రోజుల్లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా పెండింగ్ కేసుల పరిష్కారం దాదాపు 3,700 మందికి పైగా ఉద్యోగులకు సంబంధించి పెండింగ్ లో ఉన్న కేసులను పరిష్కరించేందుకు ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించాలని కోరారు.మందుల కొరతపై చర్యలు సింగరేణి వ్యాప్తంగా ఉన్న ఏరియా ఆసుపత్రులన్నింటిలో మందుల కొరత ఉందని, వెంటనే వాటిని పూర్తిగా అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టాలని కోరారు. మెడికల్ బోర్డు నుంచి తిరిగి పనికి వచ్చిన వారికోసం వన్ టైమ్ సెటిల్మెంట్ మెడికల్ బోర్డు ద్వారా ఫిట్ ఫర్ సేమ్ డ్యూటీగా ప్రకటించబడి, రిటైర్మెంట్ కు రెండేళ్లలోపు ఉన్న కార్మికులకు వన్ టైమ్ సెటిల్మెంట్ కింద మరో అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు ధర్మపురి, త్యాగరాజన్, వైస్ ప్రెసిడెంట్లు దాస్, అక్బర్ అలీ, రీజినల్ జనరల్ సెక్రటరీలు ఆల్బర్ట్, గోచికొండ సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ పీతాంబరం తదితరులు పాల్గొన్నారు.


## హాజరత్ నాగుల్ మీరా దర్గా నీ సందర్శించినా ఎం. పి



**లక్ష్మిదేవిపల్లి, జూన్ 20(ప్రజాజ్యోతి) :** చుంచుపల్లి మండలం గరిమెళ్ళపాడు గ్రామపంచాయతీ లోని మేషన్ కాలనీ గ్రామం లోనీ హాజరత్ నాగుల్ మీరా దర్గా నీ 2005 సంవత్సరం నుండి ఉర్సు, మొహర్రం ఉత్సవాలు జరపటం జరుగుతుంది. ఈ దర్గా యొక్క ప్రత్యేకలు తెలుసుకొని చుట్టుప్రక్కల జిల్లాలో నీ, అలాగే చుట్టుప్రక్కల గ్రామాల భక్తులు వచ్చి సందర్శిస్తారు. ప్రతి సంవత్సరం ఉర్సు వేడుకలు వేలాది మంది భక్తులు వచ్చి ఈ వేడుకలో పాల్గొంటారు. ఈ దర్గా యొక్క ప్రత్యేకత తెలుకొని ఎం. పి రఘురామ్ సహాయం రెడ్డి, ఈ దర్గా కీ నా వంతు సహాయం చేస్తాను అని అన్నారు. ఈ ప్రోగ్రాములో మాజీ జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, ఆళ్ల మురళి, రజాక్ పాల్గొన్నారు.

## తడికలపూడి క్రాస్ రోడ్డు బంజార్ అంధకారం





**టేకులపల్లి,జూన్20, ప్రజాజ్యోతి :** మండలంలోని తడికలపూడి క్రాస్ రోడ్డు బంజార్ అంధకారం ఉన్నది పట్టించుకునే అధికారులు లేరని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. గత కొన్ని రోజులుగా వెలగని సెంటర్ లైటింగ్, దానితో పాటు బజార్ మొత్తం అంధకారంలో ఉందని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. నిజానికి ఎమ్మార్వో ఎంపీడీవో నా కార్యాలయాల దగ్గర ఉన్నటువంటి ఈ ప్రదేశం, గోలియా తండా గ్రామపంచాయతీ కార్యాలయం పక్కనే ఈ బంజార్ అని గ్రామస్తులు ఆరోపించారు. బజార్లలో పాములు, పిచ్చి కుక్కలు వల్ల ప్రమాదన బారిన పడతారని, అలాగే పిల్లలు కిరాణం షాపులకు తిరుగుతారు అని తెలిపారు. అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ చూపించి అనునిత్యం లైట్లు వెలిగే విధంగా చూడాలని వారు కోరారు.

## భూ అక్రమార్కులకు పట్టాలు ఇవ్వొద్దు

- తెలంగాణ రైతు కూలీ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శిడి పున్నంచంద్




**పాల్వంచ(రూరల్), జూన్ 20,ప్రజా జ్యోతి :** పాల్వంచ మండలం పాండు రంగాపురం రెవిన్యూ సర్వేనెంబర్ 126/151,126/152, 126/162, 126/11 భూముల్లో కొందరు భూ అక్రమార్కులు భూభారతిలో పట్టాల కోసం దరఖాస్తు చేసుకున్నారని వాటిని తిరస్కరించి వాస్తవ సాగుదారులైన పేద ప్రజలకు పట్టాలు ఇవ్వాలని తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి డి పున్నం చంద్ డిమాండ్ చేశారు.శుక్రవారం పాల్వంచ మండలం పాండురంగాపురం రెవిన్యూ సర్వేనెంబర్ 126 లో అక్రమార్కులకు పట్టాలు ఇవ్వొద్దని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ కార్యాలయం ముందు తెలంగాణ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తాహసిల్దార్ దార ప్రసాద్ గారికి ఇవ్వడం జరిగింది. తాహసిల్దార్ స్పందిస్తూ భూములు పరిశీలిస్తామని అప్పటివరకు పట్టాలు జా రీ చేయమని హామీ ఇచ్చారు. ఈ ధర్నా ను ఉద్దేశించి పున్నం చందు మాట్లా డుతూ గత రెండు దశాబ్దాలుగా 167 మంది పేదలు ఆదివాసీలు చెట్లు, తుప్పలతో కూడి ఉన్న రెవిన్యూ భూమిని చదును చేసి సాగు చేస్తున్నారని తెలిపారు. ఆ భూమిపై కన్నేసిన అక్రమార్కులు సాగుదారులకు సంబంధం లేకుండా డబ్బు,రాజకీయ పలుకుబడిని ఉపయోగించి రికార్డుల్లో నమోదు చేయించుకునేందుకు అనేక కుట్రలు పొందుతున్నారని,ఇప్పుడు కూడా భూభారతిలో దరఖాస్తు చేసుకున్నారని ఆయన పేర్కొన్న సర్వే నెంబర్లలోని అక్రమార్కుల దరఖాస్తులను తిరస్కరించి పేదలు ఆదివాసీలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదలకు, ఆదివాసీలకు అన్యాయం జరిగితే పెద్ద ఎత్తున ఆందోళన ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతుకూరి సంఘం జిల్లా నాయకులు కుంజ వెంకటేశ్వర్లు,సోందే గోపమ్మ, కుంజ సోమక్క,తోలేం మమత, గౌతమి,వర్స దనమ్మ,డి పూజిత, నైనారపు నరసింహారావు, రాంబాబు,కారం నరసింహారావు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు స్వర్ణకవచాలంకరణ

**భద్రాచలం కల్చరల్ , జూన్ 20(ప్రజాజ్యోతి ) :** భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి దేవస్థానంలో శుక్రవారం అంతరాలయంలోని మూలవరులకు బెంగుళూరు భక్తులు రూ.5కోట్లతో తయారుచేయించి సమర్పించిన స్వర్ణాంగ స్వర్ణ కవచాలను అర్చకులు ధరింపచేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతసేవ, ఆరాధన, ఆరగింపు, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కల్యాణ మూర్తులకు బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

## దర్శన, ప్రసాద టికెట్ల టోకెన్ల స్వీకరణకు కియోస్క్ మిషన్లు

- భద్రాద్రి ఆలయ ఈవో రమాదేవి



**భద్రాచలం, జూన్ 20,ప్రజాజ్యోతి :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం భక్తుల సౌకర్యార్ధం డిజిటల్ సేవలను మరింత మెరుగుపర్చేందుకు ఫెడరల్ బ్యాంకు సౌజన్యంతో భక్తులు అతి సులభంగా దర్శన, ప్రసాద టికెట్ టోకెన్లు స్వీకరించడానికి ఆలయ లడ్డూ కౌంటర్ల వద్ద కియాస్కి మిషన్లను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు ఆలయ ఈవో రమాదేవి తెలిపారు. త్వరలోనే భక్తులు ఈ సేవలు వినియోగించుకోవచ్చని తెలిపారు. కియోస్క్ మిషన్ ప్రధాన కార్యక్రమంలో భద్రాచలం ఈవోతో పాటు ఫెడరల్ బ్యాంకు రీజనల్ హెడ్ జయప్రకాష్, ఫెడరల్ బ్యాంకు ఖమ్మం బ్రాంచి హెడ్ శ్రీనివాస రావు, ఆలయ ఈఈ రవీంద్రనాథ్, ప్రధాన అర్చకులు రామం, పారాయణ దారు ఎస్టీజీ అంతర్వేది కృష్ణమాచార్యులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవ ర్యాలీ



**భద్రాచలం టౌన్, జూన్ 20(ప్రజాజ్యోతి ) :** జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం జీయర్ మఠం, వికాస్ తరంగణి, శివానంద ఆశ్రమం సంయుక్త ఆధ్వర్యంలో భద్రాచల పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఎలక్ట్ 25-26 అధ్యక్షురాలు కమల రాజశేఖర్,కార్యదర్శి సిద్ధారెడ్డి,కోశాధికారి రామారావు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు రామలింగేశ్వరరావు, పరిమి సోమశేఖర్, హరిచంద్ర నాయక్, వెంకటాచారి, సీతామహాలక్ష్మి,నరసింహాచారి పాల్గొన్నారు.

## మంత్రి పర్యటనను జయప్రదం చేయండి



**ఇల్లందు, జూన్ 20, ప్రజాజ్యోతి :** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ను సంసిద్ధం చేసేందుకు నేడు ఇల్లందు జెకె కాలనీ బ్లాక్ డైమండ్ స్టేడియంలో జరగనున్న భారీ బహిరంగ సభకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రానున్నందున పార్టీ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి జయ ప్రదం చేయాలని మాజీ వైస్ ఎంపీపీ మండల రాము కోరారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న స్థానిక సంస్థ ల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులను సంశుద్ధం చేసేందుకు బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల కోసం అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు లో భాగంగా ప్రతి ఒక్క హామీని తప్పనిసరిగా అమలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య నేతృత్వంలో నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందుతుందని తెలి పారు. నేడు జరిగే బహిరంగ సభకు మండలంలోని 29 పంచాయతీల నుండి పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.